RNI No. APTEL/2007/20124

# స్వర్ణ భారత జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం | తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 19 | సంచిక : 41 | పేజీలు : 8 | జులై మంగళవారం 21 2026 | వెల రూ. 2.00/-

రిపోర్టర్స్ కావలెను

పత్రికా రంగంలో అనుభవం కలిగిన రిపోర్టర్లు జిల్లా, నియోజకవర్గ ఇన్చార్జిలుగా, మండల రిపోర్టర్లుగా పనిచేయుటకు ఉత్సాహంతమైన యువకులకు కావలెను.

ఫోన్ నెంబర్ : 94948 05788

# పార్లమెంట్‌పై యువ గళం...

## ఢిల్లీలో ఉద్రిక్తత




- లాఠీచార్జ్, టియర్ గ్యాస్, అరెస్టులతో ఉద్రిక్త వాతావరణం
- ఎన్టీఏ రద్దు, మంత్రి రాజీనామాపై నిరసనలు
- వేలాది మంది విద్యార్థులతో జంతర్‌మంతర్ కిక్కిరిసింది
- వర్షాన్ని లెక్కచేయకుండా రాజధానికి పోటెత్తిన యువత
- జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వరకు ఆందోళనల జోరు
- కేంద్ర మంత్రులతో ఉద్యమ నేతల కీలక చర్చలు

ఢిల్లీ ఉలిక్కి పడింది. దేశ యువతలోని ఆవేశం, ఆక్రోశం, ఆవేదన, ఆందోళనను తక్కువ అంచనా వేసిన కేంద్రం యువతరం పట్టుదలను చూసి ఖంగుతింది. నీట్ పేపర్ లీక్, సీబీఎస్‌ఈలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్టీఏను రద్దు చేయాలని, ఎన్‌ఈపీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'పార్లమెంట్ మార్చ్' ఉద్రిక్తంగా మారింది. ఢిల్లీలో భారీ వర్షం కురుస్తున్నా విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో పార్లమెంటు ప్రాంగణానికి చేరుకునే ప్రయత్నం చేశారు. వారిని చెదరగొట్టేందుకు కేంద్ర బలగాలు, పోలీసులు లాఠీచార్జ్ చేశారు. టియర్‌గ్యాస్ ప్రయోగించారు. వాటర్ కెనాన్స్‌తో యువతను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. చేతుల్లో జాతీయ జెండాలు, అంబేద్కర్, భగత్ సింగ్, మహాత్మాగాంధీ చిత్ర పటాలతో లాఠీదెబ్బలు తింటూనే యువత పార్లమెంటు భవనం సమీపంలోకి చొచ్చుకెళ్లింది. ఈ ఘటనలో అనేక మంది యువతీ యువకులు, విద్యార్థులు గాయపడ్డారు. వందలాది మందిని అరెస్టు చేసి ఢిల్లీలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయినా యువతరం బెదరలేదు.

(మిగతా 2వ పేజీలో..)

## కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

- నీట్ వివాదంపై కేంద్రమంత్రి నడ్డాతో భేటీ
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్
- ఢిల్లీలో 'చలో సంసద్' ర్యాలీ... నిరసనకారులపై లాఠీఛార్జ్
- సమస్యను అంతర్గతంగా చర్చిస్తానని నడ్డా హామీ
- డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టీకరణ

నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

(మిగతా 2వ పేజీలో..)



## విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు... ఉభయసభలు రేపటికి వాయిదా



- నీట్ లీక్‌పై విపక్షాల నిరసనలతో ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- తీవ్ర గందరగోళం నడుమ ఉభయ సభలు రోజంతటికి వాయిదా
- నీట్ అంశాన్ని ప్రస్తావించకుండా మాట్లాడిన ప్రధాని మోదీ
- విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ పార్లమెంట్ వద్ద ఆందోళనలు

(మిగతా 2వ పేజీలో..)

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్.. కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

- ఢిల్లీలో నీట్ విద్యార్థుల ఆందోళనపై పోలీసుల లాఠీఛార్జ్
- కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనమన్న సీఎం
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్
- విద్యార్థులకు అండగా ఉంటానని స్పష్టం చేసిన రేవంత్

నీట్-యూజీ 2026 పరీక్ష నిర్వహణలో చోటుచేసుకున్న అవకతవకలపై

(మిగతా 2వ పేజీలో..)



## ఒకవైపు వర్షాలు, మరోవైపు సమావేశాలు.. రెండూ దేశానికి మేలు చేయాలి: ప్రధాని మోదీ

- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆశాభావం వ్యక్తం చేసిన ప్రధాని
- దేశ యువత ఆకాంక్షలు, సామర్థ్యం అంతరిక్షంలానే అనంతమైనవని కొనియాడిన మోదీ
- తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగాన్ని విజయవంతం చేసిన స్కైరూట్ యువతపై ప్రశంసలు
- భారత్ సాధిస్తున్న విజయాలు యాదృచ్ఛికం కాదని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని వెల్లడి
- రాజస్థాన్ ఆయిల్ రిఫైనరీ, సెమీకండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలు వంటి విజయాల ప్రస్తావన

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. ఈ వర్షాకాలం, అలాగే పార్లమెంట్ సమావేశాలు రెండూ దేశానికి ఫలప్రదంగా ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ యువత సాధిస్తున్న అద్భుత విజయాలను కొనియాడుతూ, వారి సామర్థ్యం,



స్వర్ణ భారత జ్యోతి
తెలుగు దినపత్రిక

# కేంద్రమంత్రి జేపీ నడ్డాతో కాక్రోచ్ జనతా పార్టీ నాయకుల భేటీ

మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు.సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ 'పార్లమెంట్ ముట్టడి'కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు. సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

# విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు... ఉభయసభలు రేపటికి వాయిదా

మొదటి పేజీ తరువాయి)

ఆగస్టు 13 వరకు 19 రోజుల పాటు కొనసాగనున్న సమావేశాలు

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. నీట్-యూజీ పేపర్ లీక్ కుంభకోణంపై తక్షణమే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో, తొలిరోజే ఉభయ సభలు రోజంతటికీ వాయిదా పడ్డాయి. ఈ సమావేశాలు ఆగస్టు 13 వరకు జరగనుండగా, మొత్తం 19 పనిదినాలు ఉన్నాయి.ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా దివంగత సభ్యులకు నివాళులర్పించి, సభ గౌరవాన్ని కాపాడాలని సభ్యులను కోరారు. కానీ, ప్రతిపక్ష సభ్యులు నీట్ వివాదం, విద్యార్థుల ఆత్మహత్యలపై నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో స్పీకర్ మొదట సభను మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత కూడా గందరగోళం కొనసాగడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే తరహా దృశ్యాలు కనిపించాయి. సమావేశాలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడుతూ.. స్కైరూట్ రాకెట్ ప్రయోగం, హైడ్రోజన్ రైలు వంటి విజయాలను ప్రస్తావిస్తూ దేశ యువతను ప్రశంసించారు. అయితే, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన నీట్ వివాదంపై ఆయన ఏమీ మాట్లాడలేదు.మరోవైపు, నీట్ లీక్‌లకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ (కాక్‌రోచ్ జనతా పార్టీ) ఆధ్వర్యంలో జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు ర్యాలీ చేపట్టారు. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ పరిసరాల్లో ఢిల్లీ పోలీసులు, ఆర్‌ఏఎఫ్ బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు విధించారు. ఈ సమావేశాల్లో హోం మంత్రి అమిత్ షా 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు'ను ప్రవేశపెట్టనున్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్.. కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్

మొదటి పేజీ తరువాయి)

దేశ రాజధాని ఢిల్లీలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్యను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న వారిపై లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు ఆయన తన పూర్తి మద్దతు ప్రకటించారు.సోషల్ మీడియా వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు వారి గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ప్రయోగిస్తోందని ఆరోపించారు. "నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పడిన ప్రతి దెబ్బ.. ప్రశ్నలన్నా, నిజమన్నా బీజేపీకి ఉన్న భయాన్ని బహిర్గతం చేస్తోంది. నీట్ కుంభకోణంపై కేంద్రం ప్రభుత్వం జవాబుదారీతనం వహించాలి. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజైన సోమవారం, కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులు 'ఛలో పార్లమెంట్' కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)లో సమూల సంస్కరణలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ వారు పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి.



# ఒకవైపు వర్షాలు, మరోవైపు సమావేశాలు.. రెండూ దేశానికి మేలు చేయాలి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షలు అంతరిక్షం వలె అనంతమైనవని ప్రశంసించారు."వర్షాకాలం అయినా, వర్షాకాల సమావేశాలైనా రెండూ చాలా ఫలప్రదమైనవి. ఈ రెండూ ఫలవంతంగా సాగినప్పుడు దేశ సంక్షేమానికి, సర్వ జీవుల సంక్షేమానికి మేలు జరుగుతుంది. అందుకే ఈసారి కూడా రెండూ సఫలం కావాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని అన్నారు. గత నెలలో దేశం జాతీయ, అంతర్జాతీయ, అంతరిక్ష రంగాలలో అనేక మైలురాళ్లను అధిగమించిందని, ఈ విజయాల పరంపర దేశ పౌరులలో గర్వాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు.అంతరిక్ష రంగంలో యువత సాధిస్తున్న విజయాలను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతేడాది వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) చేరుకున్నారని గుర్తుచేశారు. ఈసారి హైదరాబాద్‌కు చెందిన 'స్కైరూట్ ఏరోస్పేస్' అనే సంస్థ 'మిషన్ ఆగమన్' కింద దేశంలోనే తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు. "స్కైరూట్‌లో పనిచేస్తున్న యువత సగటు వయసు కేవలం 28 సంవత్సరాలు. నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదు, 28 ఏళ్ల సగటు వయసున్న యువత గురించి మాట్లాడుతున్నాను. వీరు అంతర్జాతీయ స్థాయిలో భారత పతాకాన్ని సగర్వంగా ఎగరవేశారు" అని మోదీ అన్నారు.భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, ఆమోదం పొందుతోందని ప్రధాని వివరించారు. "ఇది యాదృచ్ఛికంగా జరుగుతున్నది కాదు. ఇదొక శక్తిమంతమైన సందేశం. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలె అపరిమితమైనవి అనడానికి ఇంతకంటే స్ఫూర్తిదాయకమైన సందేశం మరొకటి ఉండదు" అని ఆయన వ్యాఖ్యానించారు.ఇదే సమయంలో దేశంలో సాధించిన ఇతర విజయాలను కూడా ప్రధాని గుర్తుచేశారు. రాజస్థాన్‌లో భారీ ఆయిల్ రిఫైనరీని జాతికి అంకితం చేయడం, దేశంలో మూడో సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించడం, ప్రపంచంలో అతికొద్ది దేశాల వద్ద మాత్రమే ఉన్న గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత రైలును అందుబాటులోకి తీసుకురావడం వంటివి జరిగాయని తెలిపారు. "ఈ విజయాలన్నీ భారతదేశ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, కార్మికుల అంకితభావానికి నిదర్శనం. వీరంతా దేశం కోసం కలిసికట్టుగా పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# పార్లమెంట్‌పై యువ గళం... ఢిల్లీలో ఉద్రిక్తత

మరోవైపు పార్లమెంటులోనూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. సీజేపీ డిమాండ్లలో తప్పు ఏముందో చెప్పాలంటూ కేంద్ర మంత్రుల్ని నిలదీశారు. సర్కారు లోపాలు, బాధ్యతారాహిత్యానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించాయి. ఇంటా, బయట పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారడంతో కేంద్రం దిగిరాక తప్పలేదు. కేంద్ర మంత్రి జేపీ నడ్డా సీజేపీ నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు తమ మూడు ప్రధాన డిమాండ్లను ఆయన వద్ద పునరుద్ఘాటించారు. మరోవైపు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆస్పత్రిలో నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ నేతలు ఆదర్శ ఎం.సాజీ, ఆయుషీ ఘోష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నేహా, మనీష్, అమీన్ లు తమ దీక్షల్ని విరమించారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు.

ఆందోళనకారులతో నిండిన జంతర్‌మంతర్??

సీజేపీ నేతృత్వంలో చేపట్టిన పార్లమెంట్ మార్చ్‌తో ఢిల్లీ జంతర్‌మంతర్ యువతరంతో నిండిపోయింది. విద్యార్థులు, యువతీ యువకులు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా అక్కడకు తరలివచ్చారు. వారి నిరసనలతో దేశ రాజధాని స్తంభించింది. భారీ వర్షం కురుస్తున్నా, పోలీసుల ఆంక్షలు హెచ్చరిస్తున్నా యువతరం ఎక్కడా బెదరలేదు. సోమవారం ఉదయాన్నే దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు, యువత, మద్దతుదారులు జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. వారికి సంఘీభావంగా పలువురు సినీ నటులు, రాజకీయ నేతలు, ప్రజాస్వామ్యవాదులు, హక్కుల కార్యకర్తలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

ఎక్కడికక్కడ అడ్డగింతలు

పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చిన విద్యార్థులను పోలీసులు, కేంద్ర బలగాలు మెట్రో స్టేషన్లు, ఇతర ప్రాంతాల వద్దే అడ్డుకున్నాయి. జంతర్‌మంతర్ వద్దకు వెళ్లకుండా కట్టడి చేసే ప్రయత్నం చేశాయి. సీజేపీ చీఫ్ అభిజీత్ దీప్కే కు మద్దతు తెలిపేందుకు వచ్చిన పార్లమెంట్ సభ్యులు, రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులను కూడా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో అక్కడ కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. చివరకు నేతలు దీప్కే నిరాహార దీక్ష చేపట్టిన వేదిక వద్దకు చేరుకొని సంఘీభావం తెలిపారు. మరోవైపు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, పారా మిలటరీ బలగాలతో ఢిల్లీ పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించారు. వాటర్ కెనాన్లు, టియర్ గ్యాస్ లను ప్రయోగించారు. చుట్టూ బారికేడ్లు, ఫెన్సింగ్ లతో విద్యార్థులు, యువతను నిర్బంధించారు. వారిపై పోలీసులు జులుం ప్రదర్శించారు. పోలీసుల లాఠీచార్జ్‌తో వందలాది మందికి గాయాలయ్యాయి. ఈ-డ్రోన్ వీడియోలో జంతర్ మంతర్ తో పాటు కిలోమీటర్ల పొడవున ఆందోళన కారులు బారులు తీరి కనిపించారు. ఆ పక్కనే ఉన్న పార్లమెంట్ స్ట్రీట్, రెసినా హిల్స్, ఇండియా గేట్, రాజేంద్ర ప్రసాద్ రోడ్, సెంట్రల్ ఢిల్లీ మొత్తం విద్యార్థులతో నిండిపోయింది.

పార్లమెంట్ సమీపానికి విద్యార్థులు, యువత

మధ్యాహ్నం తరువాత జంతర్ మంతర్ నుంచి కిలో మీటర్ దూరంలో ఉన్న పార్లమెంట్ వైపునకు పెద్ద సంఖ్యలో ఆందోళనకారులు కదిలారు. జాతీయ జెండాలు, అంబేద్కర్, భగత్ సింగ్, మహాత్మా గాంధీ తదితర ప్రముఖుల చిత్ర పటాలను చేతిలో పట్టుకొని శాంతియుతంగా నినాదాలతో ముందుకు సాగారు. కొందరు సంసద్ మార్గ్ వైపు నుంచి పార్లమెంట్ చేరుకునేందుకు ప్రయత్నించారు. వారిని భద్రతా బలగాలు అడ్డుకున్నాయి. నిరసనకారులపై పోలీసులు లాఠీలు ఝులిపించారు. పలువురికి గాయాలయ్యాయి. వీరికి అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించారు. మరోవైపు జంతర్ మంతర్ సర్కిల్ వద్ద నుంచి మరికొంత మంది పార్లమెంట్ వైపు కదం తొక్కారు. వీరిని పోలీసులు నిలువరించే ప్రయత్నం చేశారు. వేలాది సంఖ్యలో ఉన్న ఆందోళనకారులను అడ్డుకోవడం భద్రతా బలగాలకు సాధ్యం కాలేదు. నిర్బంధాలను ఎదుర్కొంటూ, లాఠీదెబ్బలు తింటూఆదే మార్గంలో ముందుకు నడుస్తూ, రైసినా హిల్స్ మీదుగా పార్లమెంట్ వైపునకు వెళ్లారు. ఈ సందర్భంగా రైల్ భవన్, పార్లమెంట్ సమీపాన ఉన్న ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా దగ్గర విద్యార్థులు, యువతపై ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ భాష్ప వాయువు(టియర్ గ్యాస్)ను ప్రయోగించింది. అనంతరం లాఠీచార్జ్ చేసి విద్యార్థులు, యువతపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.

పార్లమెంట్ మెయిన్ గేట్ మూసివేత

సీజేపీ మార్చ్ పార్లమెంట్ సమీపానికి రావడంతో పార్లమెంట్ భద్రతా బలగాలు ఒక్క సారిగా అలర్ట్ అయ్యాయి. విజయ్ చౌక్ నుంచి పార్లమెంట్‌కు ఉపరాష్ట్రపతి, ప్రధాని, హోం మంత్రి, ఇతర మంత్రులు, ఎంపీలు వెళ్లే మెయిన్ గేట్‌కు పార్లమెంట్ భద్రతా సిబ్బంది తాళం వేశారు. ఈ గేటును దాటుకొని వస్తే అడ్డుకునేలా ఫైర్ ఇంజన్ పైపులను పోలే వాటర్ పైపులను సిద్ధం చేసుకున్నారు. పరిస్థితులు చేయి దాటితే తుపాకి కాల్పులు చేసేలా సీఐఎస్ఎఫ్ సిబ్బంది పొజిషన్ తీసుకున్నారు. ప్రెస్ క్లబ్ దగ్గర ఉద్రిక్తత ఏర్పడటంతో ఆ సమీపంలోని కేంద్ర ప్రభుత్వ ఆఫీసులను మూసి వేశారు. ఎవరినీ లోనికి రాకుండా భద్రతను పెంచారు.

'ఎంతైనా కొట్టండి' 'బొద్దింకల' గాండ్రింపు?

ఇండియా గేట్, పార్లమెంట్‌కు వెళ్లే రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. కానీ ప్రజలు వీటన్నింటినీ దాటుకుని ఢిల్లీకి తరలిరావడంతో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలు వృధా అయ్యాయి. పార్లమెంట్ సమీప ప్రాంతం 'బొద్దింకల'తో నిండిపోయింది. 'పార్లమెంట్ మార్చ్' లో పాల్గొన్న నిరసనకారులపై పలు చోట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరించారు. ఒక్కొక్కరినీ టార్గెట్ చేసుకొని, రౌండప్ చేసి లాఠీలతో చితకబాదారు. ఒక ఆందోళన కారుడిని ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్(చుట్టు ముట్టి) ఐదుగురు కలిసి చావ బాదారు. ఈ దెబ్బలను తట్టుకొని అలాగే నిలిచిపోయిన నిరసనకారుడు ఎంతైనా కొట్టండి అంటూ అరుస్తోన్న వీడియో వైరల్ అయింది. మరికొన్ని చోట్ల ఇలాంటి పరిస్థితే కనిపించింది. ఒక యువకుడికి చాఠీఛార్జ్‌లో కాలికి తీవ్రగాయమైంది. అయినప్పటికీ, నినాదాలు చేస్తూనే ఉండటం అక్కడివారిని కదిలించింది. అంతకు ముందు.. మద్దతుదారులు "శాంతంగా ఉండాలి" అని సీజేపీ కోరింది. 'కొన్ని చోట్ల మిమ్మల్ని అడ్డగించినప్పటికీ, ప్రశాంతంగా ఉండి శాంతిని కాపాడండి. మనం శాంతి, ప్రేమతో మాత్రమే దీన్ని గెలుస్తాం" అని పేర్కొంది. దీంతో విద్యార్థులు, యువత ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులే విద్యార్థులు, యువతపై అమానవీయంగా దాడికి దిగారు. నటులు ప్రకాష్ రాజ్, షబానా అజ్మీలపై కూడా భద్రతా దళాలు దాడి చేశాయి. గీతాంజలి ఆంగ్మోపై దారుణంగా దాడి జరిగింది. జంతర్ మంతర్ వద్ద నిరసన వేదికలను ధ్వంసం చేశారు.

సీపీఐ(ఎం) సహా పలువురి మద్దతు

పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను కొనసాగిస్తున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, ఎస్ఎఫ్ఐ నేతలు ఆదర్శ ఎం.సాజీ, ఐషీ ఘోష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు నేహా, మనీష్, అమీన్ లు తమ నిరాహార దీక్షల్ని విరమించారు. వీరితో సీపీఐ(ఎం) ఎంపీ అమ్రారామ్, బాలీవుడ్ సీనియర్ నటి షబానా అజ్మీ, నటుడు ప్రకాశ్ రాజ్, ఆర్జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా, ఆర్జేడీ నేత రాజా రామ్ పాల్, సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్, నీట్ ప్రశ్నపత్రం లీక్ నేపథ్యంలో ఉత్తరాఖండ్‌లో ఆత్మహత్య చేసుకున్న రియా థాపా తండ్రి, మాజీ సైనికుడు రాజేష్ థాపాలు నిమ్మ రసాలు ఇచ్చి వారితో దీక్షలు విరమింపజేశారు. ఎస్ఎఫ్ఐ నేతలు ఆదర్శ ఎం.సాజీ, ఆయుషీ ఘోష్‌లు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, సీనియర్ నాయకురాలు బృందా కరత్, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ అరుణ్ కుమార్, విజూ కృష్ణన్, నిలోత్పల్ బసు, కేంద్ర కమిటీ సభ్యులు కనికా ఘోష్, ఏఐఏడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ సమక్షంలో దీక్ష విరమించారు. నిరాహార దీక్షలు ముగిసినా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు సీజేపీ పోరాటం కొనసాగుతుందని నేతలు ప్రకటించారు. మరోవైపు అభిజీత్ దీప్కే అరెస్ట్ పై కాసేపు గందరగోళం నెలకొంది. దీప్కే ను పోలీసులు అరెస్ట్ చేశారని సిజెపి అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ సోషల్ మీడియా 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. ఈ వాదనలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. దీప్కే పోలీసుల అదుపులో లేరని, ఆయన వేదికపైనే ఉన్నాడని ఢిల్లీ పోలీసులు తన అధికారిక ఎక్స్ ఖాతాలో స్పష్టత ఇచ్చారు.

స్వర్ణ భారత జ్యోతి
తెలుగు దినపత్రిక
జులై । మంగళవారం । 21 । 2026



# మారుతీనగర్--ఆఫీసర్స్ కాలనీ పార్కు స్థలాన్ని పరిరక్షించాలి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు.





**ఎల్బీనగర్ : జులై 20 భారత జ్యోతి.**

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మారుతీనగర్ ఆఫీసర్స్ కాలనీకి చెందిన పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి భవన నిర్మాణం చేపడుతున్నారని కాలనీవాసులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఎల్బీనగర్ అసెంబ్లీ బీజేపీ పార్టీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, కాలనీ వాసుల ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం లో ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. అనంతరం కార్యాలయం ముందు వినూత్న రీతిలో "వంటా--వార్పు" కార్యక్రమంతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సామ రంగారెడ్డి, లచ్చి రెడ్డి లు గత కొన్ని రోజులుగా పార్కు స్థల ఆక్రమణపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో బీజేపీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.బీజేపీ నాయకుల నిరసనకు స్పందించిన అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని, పార్కు స్థలాన్ని పరిరక్షిస్తామని, అక్రమంగా కబ్జా చేసి భవన నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం పార్కు స్థలాన్ని జెసిపి సహాయంతో శుభ్రం చేయడం జరుగుతుంది.కాలనీ ప్రజలకు ఎంతో అవసరమైన పార్కు స్థలాన్ని కాపాడేందుకు నిరంతరం కృషి చేసిన ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి కి మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కి, అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి , బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, హస్తినాపురం అధ్యక్షులు



మల్లేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్, విజయ్ కుమార్, నూతి శ్రీనివాస్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్,విష్ణువర్ధన్ రెడ్డి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భార్గవ్ తేజ, మహిళా నాయకురాలు కవితా రెడ్డి, బీజేపీ నాయకులు శంకరయ్య గౌడ్, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రవి శంకర్, కృష్ణారెడ్డి, సంగమేశ్వర్, శ్రీనివాసరావు, కిషోర్, విజయ్ కుమార్, నరసింహ, సిద్దేశ్వర్, రఘువీర్, గిరి, దుర్గా, వినోద్, మారుతీ నగర్ కాలనీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఆఫీసర్స్ కాలనీ అధ్యక్షులు బాలాజీ, వెంకట్ రెడ్డి, నాయుడు, శ్రీనివాస్, అనిల్ కుమార్ కాలనీ సభ్యులు అరుణ, దుర్గ, స్వాతి, సత్య, ఉమా, శారద, బిందు, సత్యవేణి, మాధవి, భార్గవి, యాదమ్మ, సుచిత్ర, సరిత, ప్రసన్న, అశ్విని, సునీత, శ్రీ మాల, మహేశ్వరి, రమ్య, నాగలక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరచడమే కాకుండా నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించుకొని సమాజానికి ఉపయోగపడాలి.





**కళ్లెం జీవన్ రెడ్డి.**

**హయత్నగర్ జూలై 20 భారత జ్యోతి.**

విద్యార్థులు విద్యలో ప్రతిభ కనబరచడమే కాకుండా నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించు కొని సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని మాజీ కార్పొరేటర్ జీవన్ రెడ్డి వెల్లడించారు.ఆకాంక్షించారు.పాఠశాలలు విద్యను అందించడంతో పాటు విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించే వేదికలుగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.హయత్నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్లో ఘనంగా నిర్వహించిన ఇన్వెస్టిచర్ సెరిమనీ కార్యక్రమానికి హయత్నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు, సాష్‌లు ప్రదానం చేసి వారి బాధ్యతలను అధికారికంగా స్వీకరింప జేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి , ఏటీఎం రవీంద్ర బాబు , ప్రిన్సిపాల్ లావణ్య, అడ్మిన్ ఆఫీసర్స్ అనంత చంద్ర శేఖర్ గౌడ్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోరంద మహేష్, నాయకులు ఎర్ర శ్రీకాంత్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం..!

**హైదరాబాద్: జూలై 20 భారత జ్యోతి.**

జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు సమాచారం. ఎర్రగడ్డలోని మోతీనగర్‌లో తన సోదరుడి నివాసంలో ఈ ఘటన జరిగినట్లు తెలిసింది.కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఎస్ఆర్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిపై అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.కాగా, శనివారం సహచర మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉదయ్ కృష్ణారెడ్డిపై ఫిర్యాదు చేశారు. తనను లైంగికంగా వేధించడంతో పాటు వాట్సాప్‌లో అసభ్యకర సందేశాలు పంపి, అసభ్య పదజాలంతో దూషించారని ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసు నమోదైన అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డి తీవ్ర మానసిక ఒత్తిడికి గురై, అదే పరిస్థితిలో తన సోదరుడి ఇంటికి వెళ్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం.అయితే, ఆత్మహత్యాయత్నా నికి గల కారణాలపై పోలీసులు ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.లైంగిక వేధింపుల కేసుతో పాటు ఆత్మహత్యాయత్నం ఘటనపైనా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.



# అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందించాలి

**స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి.**



**హయత్ నగర్ జులై 20 భారత జ్యోతి.**

ఉమ్మడి హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీ నుండి పద్మావతి కాలనీ వరకు ప్రతి వర్షాకాలంలో వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండి స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయాంలో రూ.49 లక్షల నిధులు మంజూరై, 600 ఎం ఎం ఎఖు స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులు నేడు ప్రారంభమయ్యాయి.ఈ అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఇంజినీర్లు, అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా గుర్తించి, శ్రీనివాస్ కాలనీ--పద్మావతి కాలనీ ప్రాంతాల్లో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశ్యంతో ఈ పనులకు ప్రత్యేకంగా కృషి చేసి రూ.49 లక్షల నిధులు మంజూరు చేయించామని తెలిపారు.అభివృద్ధి పనులు ఆలస్యమైనప్పటికీ, ఇప్పుడు ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమం పూర్తయ్యే వరకు తన వంతు బాధ్యతగా నిరంతరం పర్యవేక్షిస్తానని పేర్కొన్నారు.ఈ పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిన అనంతరం శ్రీనివాస్ కాలనీ, పద్మావతి కాలనీతో పాటు పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించి, రోడ్లపై నీరు నిలిచిపోవడం తగ్గడంతో స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు వాహనదారులు సౌకర్యవంతంగా రాకపోకలు సాగించే అవకాశం కలుగుతుందని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, హయత్‌నగర్ డివిజన్ అభివృద్ధి కోసం గతంలో చేసినట్లుగానే భవిష్యత్తులో కూడా నిరంతరం ప్రజలతో కలిసి పనిచేస్తానని కళ్లెం నవజీవన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఇరు కాలనీలా సంక్షేమ సంఘం సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఎడ్యుకేటర్ హానర్ అవార్డు అందుకున్న డాక్టర్ కరాటే రాము

**హస్తినాపురం 20( భారత జ్యోతి )**




అగ్రికల్చర్ కాలనీ హస్తినాపురం కి చెందిన ఐటీ. డి. రాము మార్షల్ ఆర్ట్స్ కరాటే లో నాలుగు సార్లు గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించినందుకు శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఆదివారం 19.7.2026 న శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ పట్నం కమలా మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సినీ నటుడు డాక్టర్ బి. పృథ్వీ రాజ్ హాజరై అవార్డు గ్రహీతలకు అవార్డు ప్రదానం చేసారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలి.

**మధుయాష్కీ గౌడ్.**

**కందుకూర్ జులై 20 భారత జ్యోతి.**



తుక్కుగూడలోని "తూళ్ళ యాదయ్య గౌడ్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల"లో నూతనంగా నిర్మించిన కళావేదిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యత మైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని మధుయాష్కి గౌడ్ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మధుయాష్కి గౌడ్ కు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.



స్వర్ణ భారత జ్యోతి
తెలుగు దినపత్రిక

## మైనర్ బాలికపై లైంగిక దాడి కేసు: నిందితుడికి 20 ఏళ్ల జైలు

**హైదరాబాద్: జూలై 20 భారత జ్యోతి.**

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి హైదరాబాద్‌లోని XII అదనపు సెషన్స్ కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించింది.పోలీసుల వివరాల ప్రకారం, కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో నమోదైన పోక్సో కేసులో మైలార్‌దేవ్‌పల్లికి చెందిన ముప్పిడి మధు కుమార్ (19)పై విచారణ జరిగింది. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆన్‌లైన్ తరగతుల కోసం ఉపయోగిస్తున్న స్మార్ట్‌ఫోన్ ద్వారా ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన నిందితుడు ప్రేమ పేరుతో బాలికకు దగ్గరై, 2021 మే 25న ఇంట్లో ఎవరూ లేని సమయంలో అక్రమంగా ప్రవేశించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.బాలిక అస్వస్థతకు గురై జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు కామాటిపుర పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు క్రైమ్ నంబర్ 74/2021గా భారతీయ శిక్షాస్మృతి (IPC) సెక్షన్ 376(3), పోక్సో చట్టంలోని సెక్షన్ 5(శ్రీ)తో పాటు సెక్షన్ 6 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో బలమైన ఆధారాలు సమర్పించడంతో గౌరవ ౹×× అదనపు సెషన్స్ జడ్జి శ్రీమతి ఎం. అర్చన కుమారి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు.కేసును సమర్థవంతంగా వాదించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. రామకృష్ణ, దర్యాప్తు అధికారి ఏసీపీ భిక్షం రెడ్డి, కోర్టు విధులను నిర్వహించిన లీగల్ సపోర్ట్ ఆఫీసర్లు, సిబ్బందిని రాజేంద్రనగర్ జోన్ డీసీపీ ఎస్. శ్రీనివాస్ అభినందించారు.

## ఎస్ఐఆర్ పై పార్టీ నాయకులు ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దు: మధుయాష్కి గౌడ్.

**ఎల్బీనగర్ జూలై 20 భారత జ్యోతి**

ఎస్ఐఆర్ పై ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు ఎనిమినేషన్ ఫామ్ ను నింపి బీఎల్ఓ లకు అందజేసేలా కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్టీ ముఖ్య నేతలు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఎల్ఎ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని సోమవారం హయత్ నగర్ టీ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. టీపీసీసీ నుంచి ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ గా గీత కార్మిక సహకార సంస్థ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పార్టీ నాయకులు, బిఎల్ఏ ల భాగస్వామ్యం మరింత పెంచేలా సీఎం రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు ఆదివారం నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మార్గ నిర్దేశం చేశారన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొన్న వారందరికీ పార్టీ పరంగా ప్రోత్సాహం ఉంటుందని, రేపు నామినేటెడ్ పదవుల్లోనూ అవకాశాలు వారికే ఉంటాయని సూచించారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ ని, సీఎం ని కూడా కల్పించి అభినందనలు తెలియజేస్తామనిసూచించారు. బిజెపి ప్రభుత్వం ఎస్ఐఆర్ ద్వారా పేదల ఓట్లు తొలగింపుతో లబ్ధి పొందాలని చూస్తుందని, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలో ఇదే జరిగిందని వివరించారు. కాబట్టి ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త పూర్తి అప్రమత్తతో ఉండాలని, రోజువారీగా బూత్ ల వారీగా బిఎల్ఏలు, సూపర్వైజర్లు టీపీసీసీకి నివేదిక అందయ్యాలని సూచించారు. నియోజకవర్గంలో 30 శాతమే ఎన్యూమరేషన్ ఫామ్స్ తిరిగి వచ్చాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ గారు మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను డివిజన్ల వారీగా నియమించిన పార్టీ సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, రోజువారీగా నివేదిక అందజేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రతిరోజు తాము ఇక్కడి పార్టీ కార్యాలయంలో అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి తన ఎన్యుమరేషన్ ఫామ్ ను నింపి అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ , డివిజన్ అధ్యక్షులు నర్సింహా యాదవ్ , చెన్నగోని రవీందర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు , జిల్లా ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి లు దేరంగుల కృష్ణ , స్వర మాధవి , అధికార ప్రతినిధి దాము మహేందర్ యాదవ్, కార్యదర్శి లతా గౌడ్ , నాయకులు రమేష్ నాయక్ , కంచర్ల కవిత , విద్యా రెడ్డి , దిండు ప్రవీణ్ గౌడ్ , అనసూయ, జాంగిర్ బాబా గౌడ్ , షరీఫ్ , షేక్ షాకీర్ , దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై పార్టీ నాయకులు ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దు: మధుయాష్కి గౌడ్.





**ఎల్బీనగర్ జూలై 20 భారత జ్యోతి**

ఎస్ఐఆర్ పై ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు ఎనిమినేషన్ ఫామ్ ను నింపి బీఎల్ఓ లకు అందజేసేలా కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్టీ ముఖ్య నేతలు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఎల్ఎ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని సోమవారం హయత్ నగర్ టీ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. టీపీసీసీ నుంచి ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ గా గీత కార్మిక సహకార సంస్థ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పార్టీ నాయకులు, బిఎల్ఏ ల భాగస్వామ్యం మరింత పెంచేలా సీఎం రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు ఆదివారం నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మార్గ నిర్దేశం చేశారన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొన్న వారందరికీ పార్టీ పరంగా ప్రోత్సాహం ఉంటుందని, రేపు నామినేటెడ్ పదవుల్లోనూ అవకాశాలు వారికే ఉంటాయని సూచించారు. అంతేకాకుండా రాహుల్ గాంధీ ని, సీఎం ని కూడా కల్పించి అభినందనలు తెలియజేస్తామని సూచించారు. బిజెపి ప్రభుత్వం ఎస్ఐఆర్ ద్వారా పేదల ఓట్లు తొలగింపుతో లబ్ధి పొందాలని చూస్తుందని, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలో ఇదే జరిగిందని వివరించారు. కాబట్టి ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త పూర్తి అప్రమత్తతో ఉండాలని, రోజువారీగా బూత్ ల వారీగా బిఎల్ఏలు, సూపర్వైజర్లు టీపీసీసీకి నివేదిక అందయ్యాలని సూచించారు. నియోజకవర్గంలో 30 శాతమే ఎన్యూమరేషన్ ఫామ్స్ తిరిగి వచ్చాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ గారు మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను డివిజన్ల వారీగా నియమించిన పార్టీ సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, రోజువారీగా నివేదిక అందజేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రతిరోజు తాము ఇక్కడి పార్టీ కార్యాలయంలో అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి తన ఎన్యుమరేషన్ ఫామ్ ను నింపి అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ , డివిజన్ అధ్యక్షులు నర్సింహా యాదవ్ , చెన్నగోని రవీందర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు , జిల్లా ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి లు దేరంగుల కృష్ణ , స్వర మాధవి , అధికార ప్రతినిధి దాము మహేందర్ యాదవ్, కార్యదర్శి లతా గౌడ్ , నాయకులు రమేష్ నాయక్ , కంచర్ల కవిత , విద్యా రెడ్డి , దిండు ప్రవీణ్ గౌడ్ , అనసూయ, జాంగిర్ బాబా గౌడ్ , షరీఫ్ , షేక్ షాకీర్ , దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మక్బూల్ పుట్టినరోజు వేడుకలు





**తనకల్లు జులై 20(భారత జ్యోతి)**

తనకల్లు మండల కేంద్రం లోని డా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కదిరి ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ జన్మదిన వేడుకలు మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డా వైయస్ రాజశేఖరరెడ్డి కి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి మక్బూల్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మక్బూల్ పుట్టిన రోజు సందర్భంగా తనకల్లు ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్లు మరియు బ్రెడ్ అందచేశారు.ఈ కార్యక్రమంలో తనకల్లు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ అన్ని రిజిస్ట్రేషన్ చేయబడును అదురు లేదు బెదురు లేదు అవినీతికి అడ్డు లేదు.తగ్గేదే లేదు అంటున్న సరూర్ నగర్ సబ్ రిజిస్టర్

- **ఇచ్చట అన్ని అక్రమ రిజిస్ట్రేషన్స్ చేయబడును వివరాలకు సంప్రదించండి సరూర్ నగర్ సబ్ రిజిస్టర్**
- **మీకు జి.పి. లే ఔట్స్ లో ఓపెన్ ప్లాట్ ఉందా ! అనధికారిక లేఔట్ ఉందా !**
- **మీకు చింత ఎందుకు.. కొండంత అండగా సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ ఉండగా**
- **సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొనసాగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్స్ దందా**
- **తవ్విన కొద్ది బయటపడుతున్న సబ్ రిజిస్టర్ అక్రమాలు.**

**సరూర్ నగర్, జూలై 20 భారత జ్యోతి.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు, దృష్ట్యా చట్టాలను సవరిస్తూ,పలు.. జీ ఓ లను, తీసుకొచ్చినప్పటికీ, ప్రభుత్వ చట్టాలను నియమ, నిబంధనలు, మనమందరం పాటించాలి. కానీ సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీ.ఓ.. ఎం..ఎస్..నెంబర్ 131, కు .తూట్లు పొడుస్తూ.. నిబంధనలు బేఖాతరు చేస్తూ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ పరిధిలోని పలు సర్వే నెంబర్స్.లలో.జి.పి. లే ఔట్స్ లో అక్రమ రిజిస్టేషన్స్ చేస్తూ దందా కొనసాగిస్తున్నట్లు.. అందుకు సంబంధించిన ఆధారాలు అన్ని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది..ఈ అక్రమ రిజిస్టేషన్స్ పలు దిన పత్రికలో వరుస కథనాలు ప్రచురించడం జరిగింది.ఇది ఇలా ఉంటే సరూర్ నగర్ సబ్ రిజిస్టర్, బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని పలు సర్వే నెంబర్స్. లొ .ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు లేకుండా అనధికారిక లేఔట్, లోని నిర్మాణాలను జి.హెచ్.ఎం.సి. బడంగ్పేట్ అధికారులు మే 12 , 2026 రోజు కూల్చి వేయడం జరిగింది. పలు సర్వే నెంబర్స్ లో ప్రభుత్వం నుండి ఏలాంటి అనుమతులు లేని లేఔట్ లో సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ రిజిస్టేషన్స్ చేయడం జరిగింది.ఈ విధంగా ఇక్కడ అన్ని రిజిస్ట్రేషన్ అంటూ అవినీతి అక్రమాలు చేస్తున్నారు. సబ్ రిజిస్టర్ వ్యవహరిస్తున్న తీరును స్పష్టంగా కనిపిస్తుంది ఒక ఉదాహరణ పురావస్తు శాఖ పరిధిలో తవ్విన కొద్ది వాస్తవాలు బయటపడినట్టు, మన సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకివస్తున్నాయి వీటన్నిటినీ బట్టి మనం గమనిస్తే..మీకు సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ పరిధిలో, అనధికారిక, లేఔట్, ఓపెన్ ప్లాట్ ఉందా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఏ మాత్రం లేదు..మీకు కొండంత అండగా సరూర్ నగర్ సాబ్ ఉండగా ఏందుకు చింత.వివిరాలకు సంప్రదించండి సరూర్ నగర్ సబ్ రిజిస్టర్..ఈ విధంగా సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ ధోరణి ఉన్నది మరి.జిల్లా రిజిస్టర్, డి.ఐ.జి.. ఐ.జి.. అవినీతి, అక్రమాలకు పాల్పడిన సంబంధిత సబ్ రిజిస్టర్, కు అవార్డ్, ఇస్తారా.. రివార్డ్ ఇచ్చి సత్కరిస్తారా, ఇక్కడ చట్టం తమ పని తాను చేస్తుందా... సరూర్ నగర్ సబ్ రిజిస్టర్ అవినీతి, అక్రమాల్లో భాగస్వాములు ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది.అగ్గి ఆరదు నిప్పు చల్లారదు అన్నట్టు..అవినీతికి అంతం లేదు.నా పంథానికి ఓటమి లేదు ఇక్కడ నడుస్తున్న తీరుబటి తెలుస్తుంది.



భారత్ జ్యోతి
తెలుగు దినపత్రిక



# నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలి. సిఐటీయు

**కదిరి జులై 20(భారత జ్యోతి)**

కదిరి సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టవర్ క్లాక్ల వద్ద ప్ల కార్డులుపట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ:–ఢిల్లీలో గత 20 రోజుల నుండి సామాజిక పర్యావరణవేత్త సోనం వాంగ్ చుక్ దీక్ష చేస్తుంటే అకారణంగా అరెస్టు చేయడం చాలా దారుణం. లక్షలాదిమంది విద్యార్థులు నీట్ రాసి సీట్లు పొందాలని ఎదురుచూస్తుంటే ఉన్నఫలంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజ్ చేయడం చాలా విడ్డూరం.ఈ పేపర్ లీకేజీ పాల్పడ్డ నిందితు లపై కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్ని విద్యార్థి సంఘాల నాయకులు శాంతియుత ఆందోళన, నిరాహార దీక్ష చేస్తున్న వారి పైన ప్రభుత్వ ధమనకాండము నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని విద్యార్థి సంఘం నాయకులు దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తుంటే బిజెపి ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు.ఇప్పటికైనా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి బాబ్జాన్,ముస్తక్ అలీ, జగన్మోహన్,రామ్మోహన్,ఆంజనేయులు, తిరుపాలు, జనార్ధన,రామానుజులు, నాగరాజు,రమణ కృష్ణ నాయక్,రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# జీహెచ్ఎంసీ ఎన్నికలు తాత్కాలికంగా నిలిపివేయండి

**తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు**

వార్డుల సరిహద్దులను తిరిగి నిర్ధారించే వరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరిన పిటిషనర్లు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వార్డుల పునర్విభజన (డీలిమిటేషన్) చట్టవిరుద్ధంగా జరిగిందని హైకోర్టులో పిటిషన్ దాఖలు1996 జీవో నంబర్ 570లోని రూల్ నంబర్ 5 ప్రకారం డీలిమిటేషన్ జనాభా లెక్కల ఆధారంగా చేయాలని, ఆ నిబంధనను ఉల్లంఘించారని పిటిషన్అదేవిధంగా 2019లో వచ్చిన తెలంగాణ మున్సిపాలిటీస్ యాక్ట్లోని సెక్షన్ 6ను కూడా ఉల్లంఘించారని కోర్టుకు తెలిపిన పిటిషనర్లు ప్రభుత్వం, పిటిషనర్ల తరపు వాదనలు విని విచారణను వాయిదా వేసిన హైకోర్టు




# అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం 78వ బోనాల వార్షిక ఉత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల..

**చాంద్రాయణగుట్ట, భారతజ్యోతి:**

చారిత్రక శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయం, (హరిబౌలి) 78వ బోనాల వార్షిక ఉత్సవాల ఆహ్వాన పత్రికను సోమవారం నాడు ఉదయం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ నగర ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బంజారా హిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్ లో జరిగిన కారిక్రమంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ తరపున బోనాల ఉత్సవాల నిర్వహణకు అని రకాలుగా సహకారం అందిస్తామని, చారిత్రిక శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారి బోనాల జాతరలో ఈ సారి కర్ణాటక రాష్టం నుండి లక్ష్మీ ఏనుగు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు డి.ఆర్.ప్రభాకర్, కార్యదర్శి కె.దత్తాత్రేయ, ప్రతినిధులు జగ్మోహన్ కపూర్, ఏ.సతీష్, ఎస్.పి.క్రాంతి కుమార్, ఏం.వినోద్ కుమార్, సాయికిరణ్, రవీందర్ చారి, ఎల్.అరుణ్, సాహిల్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# గుండె చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మూడు లక్షలు మంజూరు

**చాంద్రాయణగుట్ట, భారతజ్యోతి:**

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది నీరు పేదలు ఆర్థిక ఉపశమనం పొందుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వెంకటేష్ అన్నారు.గుండె సంబంధిత వ్యాది తో బాధపడుతున్న భువనగిరి నివాసి గట్ల రాములు కాంగ్రెస్ నేత వెంకటేష్ ను కలిసి తనకు హార్ట్ ప్రాబ్లం ఉన్నదని చికిత్స కోసం అరులక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని అన్నారు. వెంటనే స్పందించిన వెంకటేష్ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు లెటర్ ను పంపించి మూడు లక్షల రూపాయల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగి గట్ల రాములు కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన మూడు లక్షల రూపాయల మంజూరు పత్రాన్ని వెంకటేష్ సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా రోగి గట్ల రాములు మాట్లాడుతూ తన గుండె చికిత్స కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి, కాంగ్రెస్ నేత వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా బి ఎస్ మక్బూల్ జన్మదిన వేడుకలు

- పాల్గొన్న మండల వైఎస్సార్ సీపీ నాయకులు




**నల్లచెరువు జులై 20(భారత జ్యోతి)**

కదిరి నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ అహ్మద్ జన్మదిన వేడుకలను సోమవారం నల్లచెరువు మండల కన్వీనర్ శ్రీ మండెం రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన స్వగృహం నల్లచెరువు మండల వ్యాప్తంగా వైసీపీ కుటుంభ సభ్యులు,కార్యకర్తలు, మండల సీనియర్ నాయకులు,మాజీ వార్డు మెంబర్లు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు,మాజీ ఎంపిటిసిలు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు,వివిధ అనుభంద విభాగాల పదవులలో కొనసాగుతున్న నాయకులు, ప్రతి ఒక్కరూ మండెం రవికుమార్ రెడ్డి గృహం వద్దకు చేరుకొని అభిమాన నాయకుడు బి ఎస్ మక్బూల్ అహమ్మద్ నాయకత్వం వర్ధిల్లాలి,జై జగన్ అంటూ కేక్ కట్ చేసి ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు.రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ:–తమ నాయకుడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరి ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నానన్నా రు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు నరసింహారెడ్డి,రమణా రెడ్డి,భాస్కర్ రెడ్డి, రఫీ,వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి నరసింహ రెడ్డి,పంచాయతీ రాజ్ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల ఆనంద్ రెడ్డి, రైతు సంగం రాష్ట్ర కార్యదర్శి పోరెడ్డి వెంకట రెడ్డి, బి సి సెల్ జిల్లా కార్యదర్శి బోనాల ఖాదర్ వలి,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హైటెక్ రమణా నాయక్, పంచాయతీ రాజ్ అసెంబ్లీ కన్వీనర్ అక్బర్,ఎస్టీ సెల్ మండల కన్వీనర్ రామాంజులు నాయక్,రైతు సంగం మండల కన్వీనర్.సూర్య శేఖర్ రెడ్డి, వాణిజ్య విభాగ జిల్లా కార్యదర్శి గొరంట్ల రమణా రెడ్డి,జిల్లా రైతు సంగం కార్యదర్శి జి. కృష్ణ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు ఏ.లక్ష్మీపతి,సలీం,కృష్ణా నాయక్,నల్లచెరువు గ్రామ కన్వీనర్లు సూర్య శేఖర్ రెడ్డి,బావా ఖాన్,బత్యాల కృష్ణప్ప,సానే సుబ్బారెడ్డి,దొడ్డెప్ప,మలక కృష్ణారెడ్డి,పఠాన్ జానీ,చెవిటివారిపల్లి చంద్రారెడ్డి,వీరారెడ్డి,గణేష్ నాయక్, మంజునాథ్ నాయుడు,పల్లె వెంకట రెడ్డి, మధుసూదన్ రెడ్డి,మండల యూత్ కన్వీనర్ మన్సూర్,ఆదిమూర్తి, కరీమ్ ఖాన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలి.

**ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.**



**ఎల్బీనగర్ జూలై 20 భారత జ్యోతి.**

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సోమవారం మెడికల్ అండ్ హెల్త్ కాలనీలో నిర్వహించిన బోనాల పండుగ ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యాలతో ఉండే విధంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు చింతల రవికుమార్,నిర్వాహకులు అఖిలేష్ గౌడ్,సుజనా,కాలనీ సభ్యులు,నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షురాలుగా సంగీత శశిధర్ రెడ్డి నియామకం

**హస్తినాపురం జూలై 20( భారత జ్యోతి )**



హస్తినాపురం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షురాలిగా నాపై నమ్మకం ఉంచి నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ.శ్రీ రేవంత్ రెడ్డి , టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ,ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ మధు యాష్కీ గౌడ్ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మీ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తాను. అని హస్తినాపురం డివిజన్లో కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజలకు చేరువ చేస్తూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్తతో కలిసి సమష్టిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి, మెరుగు రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి పి సి సి సోషల్ మీడియా ఎన్ను శ్రీకాంత్ రెడ్డి నూతన అధ్యక్షులు గా నియమితులైన సంగీత శశిధర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వర్ణ భారత జ్యోతి
తెలుగు దినపత్రిక

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?




కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.


## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే తీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇన్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టెంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది.1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది.2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది.3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

స్వర్ణ భారత్ జ్యోతి
తెలుగు దినపత్రిక

జులై । మంగళవారం । 21 । 2026



# నా పని స్టేడియం లోపలే ఉంది

ఇంగ్లాండ్‌తో జరిగే మూడో వన్డే తర్వాత భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించనున్నారని గత కొన్ని రోజుల నుంచి ప్రచారం జరుగుతోంది. బీసీసీఐ అతడికి ముందే చెప్పిందని, దాంతో హిట్ మ్యాన్ వన్డే వరల్డ్ కప్ 2027 ప్రాబబుల్స్ లో కూడా ఉండడని చర్చ జరిగింది. కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్టర్ అజిత్ అగార్కర్ సైతం రోహిత్ శర్మతో మాట్లాడటం పూర్తయిందని.. రిటైర్మెంట్ ప్రకటించడమా.. లేక వన్డే వరల్డ్ కప్ రేసులో లేడని తేలిపోవడమో జరగుతుందని అంతా అనుకున్నారు. తన కెరీర్ మొదలుపెట్టినప్పటి నుంచి రిటైర్మెంట్ వార్తలు వింటూనే ఉన్నానని, వారిని మనం అడ్డుకోలేం అని.. స్టేడియం బయట కొందరికి చాలా మజాగా ఉంటుందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత బీసీసీఐ కార్యదర్శి దేవజీత్ సైకియా ఈ వార్తలను ఇదివరకే ఖండించారు. 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో రోహిత్ భాగం అవుతారా లేదా అనే విషయంపై ఆయన క్లారిటీ ఇవ్వలేదు. తాను రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్లు వచ్చిన వార్తలపై రోహిత్ శర్మ తొలిసారి స్పందించారు. లార్డ్స్ మైదానంలో జరిగిన మూడో, చివరి వన్డే ముగిసిన తర్వాత రోహిత్ తనపై వచ్చిన వదంతులపై తనదైన శైలిలో స్పందించాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ సెంచరీ (138 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్) సాధించాడు. లార్డ్స్ మైదానంలో వన్డే సెంచరీ చేసిన తొలి భారత ఆటగాడిగా నిలిచాడు. భారత ఓపెనర్ రోహిత్ 110 బంతుల్లో 5 సిక్సర్లు, 17 ఫోర్లు బాది స్కోర్‌బోర్డును నడిపించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 147 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి గట్టి పునాది వేశాడు. ఆ తర్వాత ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లితో కలిసి కూడా శతక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు రోహిత్. అయితే భారత్ ఈ మ్యాచ్‌లో చివరివరకూ పోరాడి ఓడిపోయింది. రోహిత్ శర్మ మాట్లాడుతూ 'మేం బర్మింగ్‌హామ్‌లో విజయంతో మంచి ప్రారంభాన్ని అందుకున్నాం. కానీ రెండో వన్డే జరిగిన కార్డిఫ్‌లో ఓడిపోయాం. ఈ రోజు బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించడంతో విజయంపై ఆశలు పెట్టుకున్నాం. చివరివరకూ పోరాడి మళ్లీ ఓడిపోయామని' అన్నాడు. నాకు తెలిసిన పని బాగా బ్యాటింగ్ చేయడం. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం. నేను అరంగేట్రం చేసినప్పటి నుండి ఇలాంటి వార్తలు వస్తూనే ఉన్నాయి. భారత్‌కు ఆడుతున్నంత కాలం ఇలాంటి మాటలు వింటూనే వచ్చాను. ఇవేవీ నాకు ముఖ్యం కాదు. మైదానంలో బరిలోకి దిగి పరుగులు చేస్తున్నానా లేదా అనేది మాత్రమే నాకు ముఖ్యం. నేను నా అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రతీసారి ప్రయత్నిస్తాను. జట్టు విజయంలో నా వంతు పాత్ర పోషించడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం దానిపైనే ఫోకస్ చేశాను. కొందరు మైదానం బయట నా గురించి ఏవో ప్రచారం చేస్తుంటారు. వాటిని అలాగే జరగనివ్వండి, ఇవి లేకపోతే జీవితంలో మజానే ఉండదు. నా పని స్టేడియం లోపలే ఉంది. వారి పని బయట చేస్తున్నారని' రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ డిసైడ్ చేసే చివరి వన్డేలో మంచి ఆరంభం లభించినప్పటికీ ఓడిపోవడంతో నిరాశ చెందాను. మేం కొన్ని రన్స్ తక్కువగా చేశాం. బౌలింగ్ విషయానికి వస్తే, ఎక్కువ వన్డే క్రికెట్ ఆడని ఆటగాళ్లు చాలా మంది ఉన్నారని అందరూ అర్థం చేసుకోవాలి. వారికి సెటిల్ కావడానికి కొంత సమయం ఇవ్వాలి. ఇంగ్లాండ్‌లో ఆడటం తనకు చాలా ఇష్టమని, అయితే లార్డ్స్ వన్డే ఇన్నింగ్స్‌ను బాగా ఎంజాయ్ చేశానని, కానీ మ్యాచ్ రిజల్ట్ నిరాశకు గురిచేసిందని అన్నారు.




# బౌలర్ల ప్రవర్తనపై కెప్టెన్ గిల్ అసంతృప్తి



ఇంగ్లాండ్‌తో జరిగిన త్రీ-మ్యాచుల వన్డే సిరీస్ లో 1-2 తేడాతో ఓటమిపాలైన తర్వాత ఇండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ టీమ్ బౌలర్ల ఫిట్‌నెస్ లెవెల్స్ పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం లార్డ్స్ వేదికగా జరిగిన క్రూషియల్ థర్డ్ వన్డేలో ఇండియా 27 రన్స్ తేడాతో ఓడిపోయి సిరీస్ ను చేజార్చుకుంది. ప్రతీ రెండు, మూడు మ్యాచ్ ల తర్వాత బౌలర్లు ఇంజ్యూరీ బ్రేక్‌డౌన్ కావడంపై గిల్ ప్రశ్నించాడు. నెక్స్ట్ ఇయర్ సౌతాఫ్రికాలో జరగబోయే మోస్ట్ ఇంపార్టెంట్ వన్డే వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నమెంట్ కు ముందు ప్లేయర్లు తమ ఫిట్‌నెస్ ను సీరియస్ గా తీసుకుంటున్నారా లేదా అని సందేహం వ్యక్తం చేశాడు. సిరీస్ స్టార్ట్ అవ్వడానికి ముందే స్టార్ పేస్ ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, నితీష్ రెడ్డి గాయాల వల్ల కంప్లీట్ గా దూరమయ్యారని గుర్తుచేశాడు. గాయాల సమస్య ఇక్కడితో ఆగలేదు. యంగ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హర్షిత్ రాణా టీ20 సిరీస్ లో హ్యామ్‌స్ట్రింగ్ టియర్ కి గురై వన్డే సిరీస్ నుంచి తప్పుకున్నాడు. సెకండ్ వన్డే లో వాషింగ్టన్ సుందర్ హ్యామ్‌స్ట్రింగ్ ప్రాబ్లెమ్ తో బాధపడగా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంపాక్ట్ ఇంజ్యూరీకి గురై డిసైడర్ థర్డ్ మ్యాచ్ కు దూరమయ్యాడు. "ఇవి ఖచ్చితంగా ఆలోచించాల్సిన బిగ్ ఇష్యూస్" అని గిల్ ఓపెన్ గా ఒప్పుకున్నాడు. "మేము అనౌన్స్ చేసిన ఫస్ట్ స్క్వాడ్ లో నుంచి దాదాపు ఫైవ్ మెంబర్స్ ఈ లాస్ట్ మ్యాచ్ లో ఆడలేదు. ఒక ప్లేయర్ గాయపడితే డిఫరెంట్ కాంబినేషన్ ట్రై చేయొచ్చు, కానీ ప్రతీ మ్యాచ్ తర్వాత ఒక ప్లేయర్ మిస్ అవుతుంటే మేము కీ ట్రిక్స్ ను మిస్ అవుతున్నట్లే" అని కెప్టెన్ క్లియర్ గా చెప్పాడు.వచ్చే ఏడు సౌతాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ లో ఇండియా ఫైనల్ వరకు వెళ్తే వరుసగా 11 మ్యాచ్ లు ఆడాల్సి ఉంటుంది. ఒక చిన్న సిరీస్ లోనే టూ లేదా త్రీ మ్యాచ్ లు కంప్లీట్ చేయలేకపోతున్న ప్లేయర్లు, అక్కడ 11 మ్యాచ్ లు ఎలా ఆడతారని గిల్ ఆందోళన చెందాడు. "వరల్డ్ కప్ దృష్టిలో ఉంచుకుంటే మేము కంటిన్యూస్ గా 11 మ్యాచ్ లు ఆడాలి. కానీ ఇక్కడ మన ప్లేయర్లు కనీసం 2-3 మ్యాచ్ ల సిరీస్ ను కూడా ప్రాపర్ గా ఫినిష్ చేయలేకపోతున్నారు. ప్లేయర్లు కంటిన్యూస్ గా మ్యాచ్ లు ఆడలేకపోవడం చాలా పెద్ద మైనస్" అని గిల్ వ్యాఖ్యానించాడు. ఎవరి పేరు ఎత్తనప్పటికీ, మ్యాచ్ జరగబోయే రోజు ఉదయాన్నే కొందరు ప్లేయర్లు అన్‌ఫిట్ అని రిపోర్ట్ చేయడంపై గిల్ తీవ్రంగా కలవరపడ్డాడు. "ప్లేయర్లు ఒకట్రెండు మ్యాచ్ లు ఆడతారు. మ్యాచ్ ఉన్న రోజు మార్నింగ్ వచ్చి నిగిల్ ఉందంటే, మేము కంప్లీట్ డిఫరెంట్ కాంబినేషన్ తో వెళ్లాల్సి వస్తుంది. ఒక ప్లేయర్ 80 పర్సెంట్ మాత్రమే ఫిట్ గా ఉన్నప్పుడు, ఫైవ్ బౌలర్ల ఆప్షన్ తో వెళ్లడం చాలా రిస్క్ విత్ డిఫికల్ట్. ఒక గ్రూప్ గా మన టీమ్ ఫిట్‌నెస్ లెవెల్స్ ను ఖచ్చితంగా ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని నేను బలంగా నమ్ముతున్నా" అని కెప్టెన్ స్పష్టం చేశాడు.

# ఆ ఇద్దరికీ రెండు నెలల బ్రేక్!?

ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా ఓటమితో ముగించింది. ఆదివారం ఐకానిక్ లార్డ్స్ మైదానం వేదికగా జరిగిన మూడో వన్డేలో 27 పరుగుల తేడాతో టీమిండియా ఓటమిపాలైంది. రోహిత్ శర్మ(110 బంతుల్లో 17 ఫోర్లు, 5 సిక్స్‌లతో 138) సెంచరీతో చెలరేగినా.. విరాట్ కోహ్లీ(74), శుభ్‌మన్ గిల్(77) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. దాంతో ఈ మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ 2-1తో కైవసం చేసుకుంది. దాంతో 7 ఏళ్ల తర్వాత భారత్‌పై ఇంగ్లండ్ వన్డే సిరీస్ గెలిచింది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ముగియడంతో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మరో 2 నెలల పాటు ఆటకు దూరంగా ఉండనున్నారు. టీమిండియా తమ తదుపరి వన్డే సిరీస్‌ను సొంతగడ్డపై వెస్టిండీస్‌తో ఆడనుంది. సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తో ఈ మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో, రెండో మ్యాచ్ సెప్టెంబర్ 30 గౌహతి వేదికగా.. మూడో వన్డే అక్టోబర్ 3 న్యూ ఛడీగఢ్‌లో జరగనుంది. ఈ రెండు నెలల బ్రేక్ సమయంలో టీమిండియా.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్, శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత వెస్టిండీస్‌తో సొంతగడ్డపై మూడు వన్డేల సిరీస్, ఐదు టీ20ల సిరీస్ జరగనున్నాయి. అక్టోబర్ చివర్లో ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టీ20ల సిరీస్ కోసం టీమిండియా.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనుంది. న్యూజిలాండ్ పర్యటన తర్వాత భారత్ ఎక్కువ వన్డే సిరీస్‌లు ఆడనుంది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఇది కొనసాగనుంది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్‌లకు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీలు.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2027 వన్డే ప్రపంచకప్ ఆడటమే లక్ష్యంగా ఈ ఇద్దరూ కొనసాగుతున్నారు. కోహ్లీ నిలకడగా రాణిస్తుండగా.. రోహిత్ శర్మ కూడా తన బ్యాట్‌తో విమర్శలకు చెక్ పెట్టాడు. వన్డే ప్రపంచకప్ ఆడే సత్తా తనలో ఇంకా ఉందని స్పష్టం చేశాడు. ఈ ఖాళీ సమయంలో రిథమ్ కోల్పోకుండా కోహ్లీ, రోహిత్‌లు ప్రాక్టీస్ చేయనున్నారు.



# బుమ్రా జట్టుకు దూరమవ్వడం లోటే.!?

లార్డ్స్ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన మూడో వన్డేలో భారత జట్టు బౌలింగ్ పూర్తిగా విఫలమైంది. మోకాలి గాయం కారణంగా సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా జట్టుకు దూరమవ్వగా.. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి దిగాడు. ప్రసిద్ధ్ కృష్ణ ఆరంభంలో వరుసగా రెండు మెయిడన్ ఓవర్లు, 20 డాట్ బాల్స్‌తో అద్భుతంగా బౌలింగ్ చేసినప్పటికీ.. అతనికి మరో ఎండ్ నుంచి పెద్దగా సహకారం లభించలేదు. ఇంగ్లాండ్ ఓపెనర్లు జాకబ్ బెథెల్, బెన్ డకెట్ మొదట జాగ్రత్తగా బ్యాటింగ్ చేసి.. ఆ తర్వాత భారత బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ఈ జోడి తొలి వికెట్‌కు 192 పరుగుల భాగస్వామ్యంతో కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పింది. ఓ వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లో భారత్‌పై ఇంగ్లాండ్ జట్టుకు ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కాగా.. ఈ స్టేడియంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో కూడా ఇదే అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం కావడం గమనార్హం. బెన్ డకెట్ 135 బంతుల్లో 141 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా.. జాకబ్ బెథెల్ 91 పరుగులు చేశాడు.టీమిండియా బౌలర్లు చెత్తగా బౌలింగ్ చేసి భారీగా పరుగులు సమర్పించుకున్నారు. భారత జట్టు 16 వైడ్లు, 9 లెగ్ బైలు, ఒక నో-బాల్‌తో సహా మొత్తం 26 అదనపు పరుగులు ఇచ్చింది. యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ తొలి ఓవర్లోనే 11 పరుగులు ఇచ్చాడు. కామెంటరీలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాసర్ హుస్సేన్, "ఇదే భారత బౌలింగ్ సారం" అని అన్నారు. టీమిండియా మాజీ కోచ్ రవిశాస్త్రి కూడా భారత బౌలింగ్‌ను చాలా సాధారణంగా ఉందని అభివర్ణించారు. ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. ఇది లార్డ్స్‌లో అత్యధిక వన్డే స్కోరు. జో రూట్ కూడా భారత్ కష్టాలను మరింత పెంచాడు. కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 74 పరుగులు చేశాడు. వన్డేలలో ఇది జో రూట్‌కు వరుసగా ఆరో యాభైకి పైగా స్కోరు. ఈ సిరీస్ మొత్తంలో భారత బౌలర్లు జో రూట్‌ను ఔట్ చేయలేకపోయారు. జో రూట్ 3 ఇన్నింగ్స్‌లలో 249 పరుగులు చేశాడు. లార్డ్స్‌లో ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు తీసినప్పటికీ.. 69 పరుగులు కూడా ఇచ్చేశాడు. గుర్నూర్ బ్రార్ (97 పరుగులు), ప్రిన్స్ యాదవ్ (79 పరుగులు), అర్ష్‌దీప్ సింగ్ (72 పరుగులు) బాగా పరుగులు ఇచ్చారు. ఇంగ్లాండ్ పవర్‌ప్లేలో 58 పరుగులు చేసినప్పటికీ.. అసలు నష్టం మధ్య ఓవర్లలో జరిగింది. అక్కడ వారు 203 పరుగులు జోడించారు. భారత్ చివరి 10 ఓవర్లలో 126 పరుగులు ఇవ్వగా.. అందులో 62 పరుగులు చివరి మూడు ఓవర్లలోనే వచ్చాయి. జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం భారత బౌలింగ్ యూనిట్‌ను పెద్ద దెబ్బతీసింది. కానీ కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టడంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పటి నుంచి భారత్ 15 వన్డేలు ఆడగా.. వాటిలో కుల్దీప్ కేవలం ఎనిమిదింటిలో మాత్రమే ఆడాడు. వాషింగ్టన్ సుందర్ గాయం తర్వాత, మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడం అతని అతిపెద్ద బలం కాబట్టి, కుల్దీప్‌కు అవకాశం లభిస్తుందని ఆశించారు. అయినప్పటికీ జట్టు యాజమాన్యం అతడిని తుది జట్టులోకి తీసుకోలేదు. లార్డ్స్‌లో ఈ ఓటమి కేవలం ఒక మ్యాచ్‌లో ఓడిపోవడం మాత్రమే కాదు.. 2027 వన్డే ప్రపంచ కప్‌ను గెలవాలంటే కేవలం జస్ప్రీత్ బుమ్రాపై ఆధారపడటం సరిపోదని కూడా ఇది స్పష్టం చేసింది. జట్టు మధ్య ఓవర్ల బౌలింగ్, సహనం, సరైన జట్టు కూర్పుపై త్వరగా దృష్టి సారించాల్సి ఉంటుంది.



స్వర్ణ భారత జ్యోతి
తెలుగు దినపత్రిక

## పివి సింధుకు రాజమౌళి శుభాకాంక్షలు

మీ మూవీలో పరిచయ నటిగా ఛాన్స్ ఇమ్మంటూ షట్లర్ రిప్లై



జపాన్ ఓపెన్ టైటిల్ విజేతగా నిలిచి భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు తేజంపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు రాజమౌళి పోస్ట్‌కు సింధు ఇచ్చిన రిప్లై అందరినీ ఆకర్షిస్తూనే నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీసింది. సింధును అభినందిస్తూ రాజమౌళి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. జపాన్ ఓపెన్ గెలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించావు. మంచి కమ్ బ్యాక్ ఇచ్చావు. కంగ్రాట్స్ సింధు. నిన్ను చూసి దేశం గర్విస్తోందని శుభాకాంక్షలు తెలిపారు. దీనికి స్పందించిన ఆమె.. ధన్యవాదాలు రాజమౌళి సర్. మీ వారణాసి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఒకవేళ మీరు తెరకెక్కించే ఏ సినిమాలో అయినా బ్యాడ్మింటన్ ప్లేయర్ పాత్ర ఉంటే.. మీ పరిచయ నటిగా మారడానికి నేను ఎంతో సంతోషిస్తాను' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పంచుకున్నారు. ప్రస్తుతం సింధు రిప్లై నెట్టింట వైరల్ అవుతుండగా.. త్వరలోనే సినిమాల్లోకి రానుందా అనే చర్చ మొదలైంది. రాజమౌళికి క్రీడాకారుల నుంచి ఈ తరహా రిక్వెస్ట్‌లు రావడం ఇదేం తొలిసారి కాదు. గతంలో ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా జక్కన్నకు ఇలాంటి రిప్లై ఇచ్చారు. తెలుగు సినిమా పాటలకు తనదైన స్టైల్‌లో డ్యాన్స్ వేస్తూ పోస్ట్‌లు పెట్టే వార్నర్‌కు.. మన దర్శకధీరుడు 'బాహుబలి' కిరీటాన్ని కూడా పంపారు. ఇక 'వారణాసి' విషయానికొస్తే.. దీని షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. అక్టోబర్ నాటికి పూర్తి చేసి వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిలీజ్ చేయనున్నారు.

## సోషల్ మీడియాకు దూరంగా ఉంటే..హాయిగా ఉంది


**నటి ఐశ్వర్య లక్ష్మి వెల్లడి**

సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల ప్రాణం హాయిగా ఉందని కేరళ సోయగం ఐశ్వర్య లక్ష్మి అన్నారు. తాజా ఇంటర్వ్యూలో తాను చేస్తున్న సినిమాల గురించి, సోషల్ మీడియా గురించి ఆసక్తికరంగా మాట్లాడారామె. 'ఒకప్పుడు సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండేదాన్ని. కానీ నా ఫొటోలు మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కామెంట్లు పెట్టి కొందరు నన్ను బాధపెట్టారు. వాళ్ల వల్ల అంతా నన్ను ద్వేషిస్తున్నట్టు అనిపించేది. ఇప్పుడు సోషల్‌మీడియాకు దూరంగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉంటున్నా. వందకోట్లు ఇచ్చినా మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం పోను' అంటూ తెగేసి చెప్పింది ఐశ్వర్య లక్ష్మి. తన తాజా సినిమా 'గట్టాకుస్తీ 2' గురించి మాట్లాడుతూ 'గట్టాకుస్తీ 2' మంచి విజయం సాధించిందని అంతా అంటుంటే ఆనందంగా ఉంది. స్త్రీ,పురుష సమానత్వాన్ని ప్రతిబింబించే సినిమా అది. అందుకే అది నా మనసుకు దగ్గరైన సినిమా.' అంటూ ఐశ్వర్యలక్ష్మి ఆనందం వెలిబుచ్చింది. ప్రస్తుతం ఓ ఫీమేల్ సెంట్రిక్ మూవీలో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నది ఐశ్వర్యలక్ష్మి. 'తీవియన్ పొట్రు', 'లవ్' అనే వెబ్ సిరీస్‌లు కూడా ఈ అమ్మడి చేతిలో ఉన్నాయి. త్వరలో తెలుగు ప్రేక్షకులను కూడా ఈ అందాలభామ పలకరించనున్నదని టాక్.



# నా మాటలు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు

ట్రోలింగ్‌కు గురయ్యారు హీరో కిరణ్ అబ్బవరం. అయితే, తన మాటలను కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని, ఆ హాలీవుడ్ చిత్రాన్ని కించపరిచే ఉద్దేశం తనకు లేదంటూ తాజాగా ఆయన వివరణ ఇచ్చారు. తన తదుపరి చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ' ప్రమోషన్లలో భాగంగా ఈ వివాదంపై ఆయన స్పందించారు. నా మాటలను ఎందుకు నెగెటివ్‌గా తీసుకుంటున్నారో అర్థం కావడంలేదు. ఈ మధ్య నా స్నేహితులు ఫోన్ చేసి 'అబ్సెషన్' సినిమా చూశావా? అని అడిగారు. షూటింగ్‌లో బిజీగా ఉండి చూడలేదని చెప్పా. ఆ సినిమాలో కూడా 'కే-ర్యాంప్' తరహాలోనే ఒక అమ్మాయి.. అబ్బాయి వెంటపడుతుందని చెప్పారు. దానికి నేను 'అయితే మన సినిమా, వాళ్లలా రూ.1500 కోట్లు సాధించలేకపోయింది' అని నవ్వుతూ బదులిచ్చా. అంతేగాని నేను ఆ రెండింటినీ పోల్చలేదు. ఈ వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తీవ్రంగా పరిగణించి, నన్ను ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. నా సినిమా కంటే కూడా ఇతర చిత్రాలను నేను ఎక్కువగా గౌరవిస్తాను. 'అబ్సెషన్'.. 'కె -ర్యాంప్' కంటే చాలా పెద్ద హిట్ సినిమా. ప్రపంచవ్యాప్తంగా దానికి మంచి గుర్తింపు ఉంది. ఆ చిత్రాన్ని నేను ఏమాత్రం కించపరచలేదు. నేను అన్న మాటలను పూర్తిగా చూస్తే అసలు విషయం అర్థమవుతుంది అని కిరణ్ స్పష్టం చేశారు. ఇక, కర్రీ బార్కర్ దర్శకత్వంలో వచ్చిన 'అబ్సెషన్' ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించింది. కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా, జైన్స్ నాని దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'కె-ర్యాంప్' సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 27.50 కోట్లు రాబట్టింది. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'చెన్నై లవ్ స్టోరీ'లో నటిస్తున్నారు. గౌరీ ప్రియ హీరోయిన్‌గా మెరవనున్నారు. ఈ మూవీ జులై 24న థియేటర్లలో విడుదల కానుంది.






# జాతీయ అవార్డు రావడం మెగా విజయం

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా రూపొందించిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. గ్రామీణ నేపథ్యంతో, కొత్త నటీనటులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రతిష్ఠాత్మక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో రెండు అవార్డులు గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు మరోసారి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం ప్రత్యేక సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మాత నిహారిక కొణిదెల తన ఆనందాన్ని భావోద్వేగంతో పంచుకున్నారు. తమ కుటుంబానికి జాతీయ అవార్డులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ.. సరిగ్గా 36 ఏళ్ల క్రితం మా నాన్న నాగబాబు నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'రుద్రవీణ' మూడు జాతీయ అవార్డులు అందుకుంది. ఇప్పుడు నేను నిర్మాతగా పూర్తి బాధ్యతతో నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' కూడా రెండు జాతీయ అవార్డులు గెలుచుకోవడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. మా కుటుంబ చరిత్ర మరోసారి పునరావృతమైనట్టుగా అనిపిస్తోంది' అని తెలిపారు. నేషనల్ అవార్డు సాధించాలనే లక్ష్యంతో ఈ సినిమాను ప్రారంభించలేదని, అయితే దర్శకుడు యదు వంశీ చెప్పిన కథ విన్న తర్వాత ఈ చిత్రాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే బలమైన కోరిక తనలో కలిగిందని నిహారిక వెల్లడించారు. ఇప్పుడు ఆ కల నిజం కావడం ఎంతో సంతృప్తినిస్తోందని చెప్పారు. ఈ అరుదైన విజయంపై మెగాస్టార్ చిరంజీవి కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారని, ఆయన నుంచి వచ్చిన ప్రశంసలు తనకు మరింత ప్రేరణనిచ్చాయని నిహారిక తెలిపారు.

Published & Owner, Editor: Ch Jangaiah, Printing at Swarna Bharatha Jyothi Printers, Office Address. H.no. 7-2-B6/3/4 Malikarjuna nagar, Bairamalguda, Sagar Ring road, L.B.Nagar, Telangana, RNI No. APTEL/2007/20124, Cell: 9666282126, Email:swarnabharathajyothi2024@ gmail.com, Website: www.swarnabharathajyothi.com